

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

మంగళవారం | 18 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5


## నవగ్రహాల ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే



*కడెం ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి)*

దస్తురాబాద్ మండలంలోని బుట్టాపూర్ గ్రామంలోని హను మన్ ఆలయంలో నవ గ్రహాల, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన పూజ లలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు ప టేల్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా హనుమంతుడి తో పా టు నవ గ్రహాల పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలి పారు. గ్రామాల్లో నెలకొన్న స మస్యలను పరిష్కరిస్తానని పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రా మస్తులు తదితరులు పాల్గొ న్నారు.




# సింగరేణి ఉన్నతికి అహర్నిశలు కృషి చేసే వాళ్లకే కంపెనీలో చోటు

**ప్రతీ విభాగం అధిపతి రానున్న పదేళ్ల కోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి**

**లక్ష్యాల సాధన లో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి**

**క్షేత్ర స్థాయి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఏరియా జీఎంలు, ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏజెంట్లతో ముఖాముఖి సమీక్షలో**

**సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ**

*రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):*

సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో సోమవారం ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్

మిగతా 2 లో... ▸



# భరోసా' కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్..

**మహిళలకు అండగా భరోసా కేంద్రాలు**

**తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు, సహాయం అందించాలి : పోలీస్ కమీషనర్ ఐపిఎస్ శ్రీనివాస్**

*బెల్లంపల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి)*

లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ "భరోసా సెంటర్" అండగా నిలుస్తుందని పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి అన్నారు. సిసిసి నస్పూర్ పాత పోలీస్ స్టేషన్ భవనంలో వున్న భరోసా సెంటర్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని

మిగతా 2 లో... ▸

# సులువుగా ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆధార్ మానిటరింగ్ కమిటీ 5వ జిల్లా స్థాయి సమావేశం**

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)*

ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా ఆధార్ సమ స్యలు సులువుగా పరిష్కరిం చుకునే విధంగా చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ (డి ఎల్ ఏ ఎంసి) 5 వ జిల్లా స్థా యి సమావేశం జిల్లా కలెక్టరేట్ సమావేశ మంది రంలో సోమ వారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా నిర్వహించారు.ఈ సంద ర్భంగా డిప్యూటి డైరెక్టర్ చైతన్య రెడ్డీ, స్టేట్ ప్రాజెక్టు మేనేజర్

మిగతా 2 లో... ▸



2 లో... ▸

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




*నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి )*

పదవ తరగతి పరీక్షల్లో మరోసారి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్.ఎస్.సి పరీక్షలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా అధికారులకు, ఉపాధ్యాయులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చామని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. పరీక్షల కోసం

మిగతా 2 లో... ▸

# కులగణన సర్వేకు మరో అవకాశం



*కాగజ్ నగర్ రూరల్: ఫిబ్రవరి17 ( ప్రజా జ్యోతి )*

తెలంగాణలో కుల గణన సర్వే దరఖాస్తుల స్వీకరణకు మరో అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం. ఈ నెల 16వ తేదీ నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తు నమోదుకు అవకాశం కల్పించారు. కావున కాగజ్ నగర్ మండలం లో కుల గణన కొరకు దరఖాస్తు చేసుకునే వారు కాగజ్ నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయి. నమోదు చేసుకోగలరని ఎంపీడీఓ రమేష్ ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



*బెల్లంపల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి )*

బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బెల్లంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ కార్యలయం లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది. అందులో భాగంగా కేక్ కట్ చేసి మొక్కలు నాటడం జరిగింది,దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ కేసీఆర్ కి ప్రజల ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటుందని,వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ముందు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారికి బెల్లంపల్లి నియోజకవర్గ తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే స్థానిక కోదండ రామాలయంలో వారు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ ,టౌన్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ , బిఆర్ఎస్వి జిల్లా ప్రెసిడెంట్ బడికల శ్రావణ్ ,మాజీ ఎంపీపీ సుభాష్ రావు ,టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బాని అరుణ్ , టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ అలీ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గోడిసేల మణి పట్టణ నాయకులు ఆవుల కొమరయ్య , సుందర్ రావు, సాజిద్ ,ఖలీల్ , పాషా ,కలీం ,ఖలీల్ , కొమ్మెర లక్ష్మణ్ , మల్లయ్య ,మణి , మహేష్ , సురేష్ సతీష్ ,లడ్డు ,మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి.

(మొదటి పేజీ తరువాయి...)

సన్నద్ధానికి ప్రత్యేకంగా సమయసారిణి రూపొందించాలన్నారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని తెలిపారు. పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య, పూర్తి చేసిన సిలబస్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పరీక్షలకు సన్నద్ధమవుతున్న వివరాలను పాఠశాలల వారిగా కలెక్టర్ ఆయా ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, ఎంఈఓలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నతికి అహర్నిశలు కృషి చేసే వాళ్లకే కంపెనీలో చోటు

(మొదటి పేజీ తరువాయి...)

మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదపడవచ్చన్నారు.ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పని చేస్తూ సంస్థను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు.సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్య నారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు ( పీ అండ్ పీ),అడ్వైజర్(ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం(కో ఆర్డినేషన్)ఎస్ డీ ఎం. సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# సులువుగా ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

నరేష్ చంద్ర లు ఈ విషయం పై వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ఈ సమావేశంలో సబ్ కలె క్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, అదనపు ఎస్ పి సురేందర్ రావు, రెవిన్యూ డివి జనల్ అధికారి వినోద్ కుమా ర్, విద్యా, వైద్యం, పంచాయి తి, ఆయా శాఖల అధికారు లు, ఈడిఎం ఆధార్ ఆపరేట ర్లు , ఎంఐఎస్ కో ఆర్డినేటర్ లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలోని ఆధార్ కేంద్రాల లో సులువుగా ఆధార్ నమో దు, పేరు, చిరునామ తదితర వివరాలు మార్పులు, చేర్పులు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రం లో గల తపాలా కార్యాలయం లో పూర్తిస్థాయి ఆధార్ నమో దు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించు కొ ని నూతన ఆధార్ కార్డు, ఆధా ర్ లో మార్పులు, చేర్పులు చే సుకోవచ్చునని తెలిపారు. ఆ ధార్ సేవలలో సాంకేతిక సమ స్యలు తలెత్తిన వెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇప్ప టి కే జిల్లాలో పలు ప్రభుత్వ కా ర్యాలయాలు, బ్యాంకులలో ఆ ధార్ సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రు ల్లో శిశువులు జన్మించిన వెంట నే వారి తల్లిదండ్రుల నుంచి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకొని శిశువులకు తగుధ్రు వీకరణ పత్రాలను మంజూరు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కలిగి ఉండేలా అ ధికారులు చర్యలు చేపట్టాల న్నారు. ఆధార్ కార్డులలో మార్పులు చేర్పులకు సంబంధించి సేవలను ప్రజలందరికీ అందు బా టులోకి తీసుకు రావాల న్నారు. త్వరలోనే ప్రత్యేక శిబి రాలను ఏర్పాటుచేసి, ఆధార్ కార్డులలో తప్పుగా ముద్రించ బడిన వివరాలను సరి చేయ డానికి చర్యలు తీసుకుంటామ న్నారు. అన్ని పాఠశాలలను వి ద్యార్థుల యొక్క ఆధార్ కార్డు లలో తప్పులు ఉన్నట్లుగా గుర్తి స్తే వాటిని సరి చేసుకునేలా ప్రో త్సహించి ఆధార్ ఎం బి యు ల పై అవగాహన కల్పించి 0–5, 15–17 సంవత్సరాల వయసు గల పాఠశాల, కళాశా ల విద్యార్థులు తప్పనిసరిగా ఆదార్ అప్ డేట్ పూర్తీ చేసు కోవాలన్నారు. ఏపీఎఎ ఆర్ ఐడి : ఆధార్ త ర హాలో అపార్ కార్డ్ ఈ ఒక్క నంబర్ తో స్టూడెంట్ హిస్టరీ మొత్తం తెలిసిపో తుంది..! వన్ నేషన్ వన్ స్టు డెంట్ ఐడి రిజిస్ట్రేషన్: 'ఆధార్' తరహాలో విద్యార్థుల కోసం ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చేందుకు అపార్ పేరుతో 'వన్ నేషన్– వన్ ఐడీ' కార్డును అందుబాటులోకి తీ సుకురావడం జరుగుతుందని అన్నారు. ఎపిఎఆర్ కార్డ్ వన్ నేషన్ వన్ ఐడి ఫర్ ఆల్ స్టుడెంట్స్ : దేశవ్యాప్తంగా ప్రభు త్వ, ప్రైవేటు, కార్పొరేటు వి ద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థు లకు ఇకపై ఆధార్ తరహాలో అపార్ ఐ డి (అటోమేటెడ్ పర్మనెంట్ అకాడమీక్ రెజిస్ట్రి – ఎపి ఎఎఆర్) గుర్తింపు కార్డు అందుబాటులోకి రానుంది. 'వన్ నేషన్– వన్ ఐడీ' పేరుతో 17 అంకెలుండే ఈ కార్డులు ఇచ్చేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. కొన్ని రాష్ట్రాల్లోని వి ద్యార్థులకు ఇప్పటికే ప్రయోగా త్మకంగా అందించడం జరిగింద నీ, జిల్లాలో త్వరగా పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారిణి నీ ఆదేశించారు. ఈ ఎస్ డి ఆఫీస్ ద్వారా అనుమతించ బడిన 17 మీ సేవా ఆధార్ పిఈసి కేంద్రాలు, ఆదిలాబాద్ లో 1 సి ఎస్ సి ఆధార్ కేంద్రం ఉన్నాయి. జిల్లాలో 11 మీ సేవ ఆదార్ కేంద్రాలు పనిచేస్తు న్నాయి.బోథ్–1, అదిలాబాద్ అర్బన్ 2, ఇచ్చోడ–1, గుడిహ త్నూర్–1, నేరేడిగొండ–1, ఉ ట్నూర్–1, నార్నూరు–1, సొనాల–1 ఇన్దర్వెల్లి–1,1– బిల్డింగ్ ఈసేవ స్వంత ప్రభుత్వా నిది పనిచేస్తున్నాయి.

పని చేయని మీసేవా ఆధార్ కేంద్రాలు 6---

అదిలాబాద్ అర్బన్, బేల, జైన త్, తలమడుగు, బజార్ హ త్నూర్, తాంసి కిట్స్ ద్యు టు యుఐడిఎఐ సస్పెన్షన్,

బి) అన్ని పిఈసిఆధార్ కేంద్రా లు 2018 నుండి ప్రభుత్వ శా ఖ ప్రాంగణంలో నడుస్తున్నా యి.

సి) డిఎల్ఎఎంసి కొత్తగా ఆది లాబాద్ లో పిఈసి వి ఎల్ ఈ ల సమస్యలు/ గ్రీవెన్స్ లను పరిష్కరించడానికి, ఆధార్ సేవలను మెరుగుపరచడానికి కొత్తగా ఏర్పాటు చేయబడింది. ఇప్పటి వరకు 4 మీటింగ్ లు నిర్వహించబడ్డాయి.

డి) ఆధార్ పిఈసి (శాశ్వత ఆధార్ కేంద్రాలు) ఏఎస్కె ఆ ధార్ సేవా కేంద్రాలుగా సూచిం చబడతాయి.

ఇ) ఈ కమిటీ ఆధార్ లో మొబైల్ అప్ డేట్ లో పురోగతిని పర్యవేక్షించవచ్చు మరియు యు ఐ డి ఏఐ ఎం–ఆదార్ మొబైల్ యాప్ ని ఉపయో గించుకోవచ్చు, ఉచిత సేవ లను పొందవచ్చు.


# భరోసా' కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్..



(మొదటి పేజీ తరువాయి...)

వారికి వైద్యుడు, సైకాలజిస్టు,న్యాయాధికారి,పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. మంచిర్యాల జోన్ లో ఎక్కడైనా పోక్సో, లైంగికదాడుల కేసులు నమోదు కాగానే బాధితులను నేరుగా భరోసా సెంటరుకు తీసుకొస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారుల ను, సిబ్బందిని ఆదేశిస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయపరమైన సూచనలు అందించి, వారికి ఎవరూ లేనప్పుడు భరోసా సెంటర్ లో ఆశ్రయం కల్పించాలన్నారు.వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు.అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు. స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, మంచిర్యాల షీ టీమ్ ఇంచార్జి ఎస్ఐ హైమ, సిసి హరీష్, తదితరులు పాల్గొన్నారు





# తెలంగాణకు శనిలా దాపురించిన రేవంత్ రెడ్డి

**మాజీ మంత్రి జోగు రామన్న**

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)*





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం కు ఒక శనిలా దాపరిచాడని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంకు మరో సారి కేసీఆర్ ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అనే కలను తన రాజ్యాంగ బద్ధమైన పోరాటం ద్వారా నిజం చేసి, ఆ రాష్ట్రాన్ని పదేళ్ల లో దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) అని జోగు రామన్న పేర్కొన్నారు. సోమవారం మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కెసిఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. గంగ పుత్ర శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈద్గా మైదానం తో పాటు చర్చల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు నాటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు మొక్కలను అందించి ప్రతి ఒక్క రూ మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడే రాష్ట్ర అభివృద్ధికి వెలుగు బాటలు వేశాడని అన్నారు. ఆయన స్ఫూర్తి పట్టుదలతో బి ఆర్ ఎ స్ పార్టీ కార్యకర్తలు సైతం ప్రజా సంక్షేమంలో ముందు ఉంటూ ప్రజాదరణ పొందడం జరుగు తుందన్నారు. ప్రజాదారణ పొందదం జరుగుతుందన్నరు. బూటకపు హామీలతో ప్రజల పై శనిలా దాపరించిన రేవంత్ రెడ్డి పాలనను మరోసారి కేసీ ఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన పై ఉద్యమిస్తామన్నారు. గడచి న పదేళ్ల కాలంలో ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి స్వార్థపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వంపాటుపడుతుందన్నారు. రానున్న రోజుల్లో బి ఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసు కుంటామన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మకం పోయిందని మరోసారి కెసి ఆర్ లాంటి నాయకుడి పాలన అంది పుచ్చుకునేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజా ఆశీర్వాదంతో కెసిఆర్ మరింత ఆయురారోగ్యంగా ఉంటూ మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు అజయ్, నారాయణ, మెట్టు ప్రహ్లాద్, యూనిస్ అక్బాని, సాజిదొద్దీన్, స్వరూప రాణి బొడగం మమత, కరుణ, పరమేశ్వర్, ధమ్మపాల్, కొండ గణేష్, పవన్ నాయక్, పందిరి భూమన్న, అశోక్ స్వామి, అప్ కం గంగయ్య, ఉగ్గే విట్టల్, దేవదాస్, ఎజాజ్, అతరుల్లా, అయ్యూబ్, దయాకర్, అసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ప్రత్యేక తరగతుల పై మండల ప్రత్యేకాధికారులు ప్రతిరోజూ పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)*



పదవ తరగతి ప్రత్యేక తరగతు లపై మండల ప్రత్యేక అధికారు లు ప్రతిరోజు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి మండలాల వారీగా పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందనీ, ప్రతీ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన తో పాటు, మెనూ ప్రకారం భోజనం, స్నాక్స్, ముఖ్యం గా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల పై దృష్టి సారించాలని, విద్యార్థులు ఒత్తిడికి గురికా కుండా ఉండేందుకు అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థుల కోసం రూపొందించిన అభ్యాస దీపికలు, తెలుగు , హిందీ, ఇంగ్లీషు, లాంగ్వేజ్ లకు సంబంధించిన సబ్జెక్ట్ టీచర్స్ లకు ఇవ్వడం జరిగిందని, అభ్యాస దీపికలపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రోజు ప్రత్యేక తరగతులకు హాజరై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేయాలనీ, గంట పాటు విద్యార్థుల తో స్పెండ్ చేసి సబ్జెక్టుల పై నివృత్తి చేయాలనీ అన్నారు. అనంతరం జన్ మన్ యోజన పథకం కింద చేపడుతున్న అంగన్వాడి భవనాలు, కొత్త అంగన్వాడి భవనాలు మంజూరైన వాటి నివేదికలు త్వరగా పంపాలని డి డబ్లుఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలు, భూ ఆక్రమణలు పై పిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ

**మున్సిపల్ కమీషనర్ సివిఎన్ రాజు**



*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)*



భూకబ్జా, భూ ఆక్రమణల పై ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 9492164153. కు మంచి స్పందన లభించిందని మున్సిపల్ కమిషనర్ సీవీయన్ రాజు తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ కి స్పందన వస్తున్నదని అన్నారు . పట్టణం లో విచ్చల విడిగా అక్రమ కట్టడాలు వెలుస్తున్నందున జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇటీవల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేసి మున్సిపల్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భం గా ఈ సోమవారం టోల్ ఫ్రీ నెంబర్ కి స్పందించి కెఆర్ కె కాలనీ లో వెలసిన అక్రమ కట్టడాన్ని టాస్క్ ఫోర్స్ టీం తొలగించారు. టోల్ ఫ్రీ నెంబర్ కి స్పందించి అక్రమ కట్టడాన్ని తొలగించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు .

# ప్రజావాణి అర్జీలను పరిశీలించి పరిష్కరించండి

**ప్రజావాణి కి 69 దరఖాస్తులు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)*

ప్రజా వాణిలో వచ్చే అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ప్రతీ సోమ వారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించారు.సోమవారం ప్రజావాణి లో 69 దరఖాస్తులు వివిధ రకాల సమస్యల పై వచ్చాయని అన్నారు.వివిధ శాఖలకు సంబంధించి పంచాయితీ, విద్యుత్, వ్యవసాయం, విద్యా, వైద్యం, మహిళా శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్, రెవెన్యు, తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఇస్తూ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి లో రెవెన్యూడివిజన్ అధికారి వినోద్ కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద కేసును చేదించిన బోథ్ పోలీసులు





*బోథ్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)*

బోథ్ మండలంలోని కౌట బి సమీపంలో ఇటీవల మోటార్ సైకిల్ ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మరణించిన సంఘటన చోటు చేసుకున్నట్లు బోథ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎస్సై కేసు కు సంబంధించి పూర్వపరాలను తెలుపుతూ ఢీకొన్న ఘటనలో మరణించిన వ్యక్తి గుర్తింపు కార్డులు ఆధారంగా మహారాష్ట్రలోని అందుబోరి ప్రాంతానికి చెందిన అరవింద్ కిషన్ జాదవ్ గా గుర్తించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే కేసును సీరియస్ గా తీసుకొని చేదించే క్రమంలో పలు ప్రాంతాలలోని మార్గాలలో ఉన్న సిసి పుటేజ్ లను పరిశీలించారు. అలాగే బజార్హత్నూర్, టోల్ ప్లాజా,లలోని సిసి టీవీ పుటేజ్ లను పరిశీలించగా ఎటువంటి ఆధారాలు లభించలేదు. ముఖ్యంగా సోనాల మార్గంలో ఉన్న పెట్రోల్ బంక్ లోని సీసీటీవీ పుటేజీ క్షుణ్ణంగా పరిశీలించదంతో ఢీ కొట్టిన వాహనాన్ని కనుగొన్నట్లు తెలిపారు. అందులోని దృశ్యాల ఆధారంగా సోనాల మండలం మహాదుగూడకు చెందిన సీడం శంభు వాహానంగా గుర్తించారు. దీంతో నిందితుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కేసును చాలెంజింగ్ గా తీసుకొని ఘటన జరిగిన 48 గంటల్లోనే సిసిటివి పుటేజ్ లను క్షుణ్ణంగా పరిశీలించి ఢీ కొట్టిన వాహనం మహీంద్రా మ్యాక్స్ బొలెరో గా నంబర్ ఏపీ 37 ఏ హెచ్ 5358 గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు చెప్పారు. దీంతో కొన్ని గంటల్లోనే పకడ్బందీగా ప్రత్యేక దృష్టి సారించి కేసును చేదించడంతో పాటుగా నిందితున్ని అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడంతో పోలీసు ఉన్నతాధికారులు ఎస్సై ప్రవీణ్ కుమార్ ను అభినందించారు.

## ఘనంగా పసుల చంటి పుట్టినరోజు వేడుకలు





**బోథ్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు జన్మదిన వేడుకలను ఇచ్చోడ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఫైర్ బ్రాండ్, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అన్ని రకాలుగా సేవలు అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి ని అభినందించి కేక్ కట్ చేయించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు సమీప భవిష్యత్తులో ఉన్నత పదవులు అందుకోవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ భోజ్జు పటేల్, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాసరెడ్డి దంపతులు, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచ శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేశ్వర్,అదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపల్లి శ్రీధర్, యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ నాయకులు, నియోజకవర్గ పలు మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న భూక్యా జాన్సన్ నాయక్



**కడెం ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):**

మండలంలోని లింగాపూర్ గ్రా మంలో జరుగుతున్న శ్రీ పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్ర హా ప్రతిష్టాపనలో భూక్యా జా న్సన్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం కమిటీ సభ్యులు భూక్యా జా న్సన్ నాయకును ఘనంగా స న్మానించారు. అనంతరం మ హాశివరాత్రి ఉత్సవాలకు సం బంధించిన గోడపత్రులను ఆవి ష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరు పుకున్నారు. అనంతరం జన్మ దిన సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బి ఆ ర్ ఎస్ పార్టీ కడెం మండల అ ధ్యక్షుడు జీవన్ రెడ్డి, బిఆర్ ఎ స్ కడెం మండల యూత్ అ ధ్యక్షుడు కమ్మలస్వామి, మా దాసు నగేష్, కుమ్మరి రంజిత్, కసులరాజేష్, కలకుంట్ల నరేష్, గర్కరాజేష్, కోలా నరేష్, బిఆ ర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మెప్మాలో....మెక్కుడేనా...?

### ఆయనొక ఉద్యోగి ...ఆపై రైల్వే కాంట్రాక్టర్ ..?

### బిగుస్తున్న ఉచ్చు ..అధికార పార్టీ నేతల చుట్టూ ప్రదక్షిణలు .. !

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)**

పేదరిక నిర్మూలన కోసం ఏర్పా టుచేసిన పట్టణ పేదరిక నిర్మూ లన పథకం( సంస్థ)లో అవినీ తి అక్రమాలు రాజ్య మేలుతు నే ఉన్నాయి. అనేక అవినీతి అక్రమాలు రోజుకు ఒకటి చొప్పున వెలుగులోకి వస్తూనే ఉ న్నాయి. అవి తవ్వినాకొద్ది బ యటపడుతున్నాయి.అయినప్పటికీ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం వల్ల పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటు న్నాయని స్ప ష్టమవుతుంది. ఉన్నతాధి కా రులు అటువైపు కన్నెత్తి చూడ కపోవడం వల్ల అందులో పని చేసే సిబ్బంది ఆడిందే ఆట, పా డింది పాటగా మారింది. గత వారం రోజులు గా ప్రజాజ్యోతి వరుస కథనాలతో అందులో జరుగుతున్న అవినీతి అక్రమా ల ను వెలికి తీస్తూ ప్రత్యేక క థనాలు వెలువరిస్తూనే ఉంది. ఇందులో భాగంగా మరో కొత్త కోణం బయట కొచ్చింది. ఆయ న ఒక ఉద్యోగి ఆపై రైల్వే కాం ట్రాక్టర్. ఆయన చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. దీని నుంచి బయ ట పడేందుకు అధికార పార్టీ నేతలు చుట్టూ ప్రదక్షిణలుచే స్తున్నారు.అసలు కహాని సూపర్ .. ఆపై మభ్యపెట్టడం .. త ప్పు దోవ పట్టించడం .. అడ్డం గా బుక్ అయితే వచ్చిన దాం ట్లోంచి ఇంత ఖర్చు చేయడం ఆయన కున్న అలవాటని ఆయన సన్నిహితులు చెప్పుకుం టారని గుసగుసలు వినిపిస్తు న్నాయి. ఇది డబ్బు సంపాదిం చాలన్న యావలో పడి ఏది. మంచి ఏది చెడు.. ?

**ఏది త ప్పు ఏది ఒప్పు అనే విచక్షణ లేకుండా అడ్డంగా బుక్ అవు తున్న ఓ అధికారి గురించి ప్రత్యేక కథనం...**

మెప్మాలో ఒక ఉద్యోగి .. అదేం టో మరి సంపాదించింది చాల దు అనుకున్నారో లేక ఇంకా బాగా సంపాదించాలి అనుకు న్నాడో గాని ఇటు ఉద్యోగం చే స్తూ అటు కాంట్రాక్టర్ ఆవ తారం ఎత్తారు.. ఇదేంటీ అనుకుంటున్నారా .. నిజం ఇలాగే ఉంటుంది .. నిజం నిప్పులాం టిది అందుకే ఏదో ఒక రోజు బ యటపడక మానదు అంటా రు సీనియర్లు.. అలాగే అది లాబాద్ పట్టణ పేదరిక నిర్మూ లన సంస్థ లో పని చేసే ఓ ఉద్యోగి ఇలాంటి వ్యవహారం చే స్తున్నారని నాకున్న విశ్వసనీ య సమాచారం.. అదే సంస్థ లో పని చేసే ప్రతి ఉద్యోగికి ఈ వ్యవహారం మొత్తం తెలుసు కానీ వారికేమి పట్టనట్టు వ్యవహరిస్తారని పలువురు అను కుంటున్నారు.. ముడుపుల విషయం లో తేడాలు వస్తా యని బయట పెట్టడం లేదా .. లేక తమ జోలికి రావడం లేదు కాబట్టి ఇది చేసినా చేసుకున్నా మన కెందుకు అనుకుంటున్నారో తెలియదు.. కానీ సంస్థ ఉ ద్యోగుల్లో మాత్రం 3 ముడుపు లు .. ఆరు ఆరోపణలు అన్న చందంగా కొనసాగుతుంది..

# పుట్టిన ఊరి కోసం సేవలు అభినందనీయం

**–ఊరి కోసం పరితపిస్తున్న చట్ల ఉమేష్ సేవలు భేష్**

**–నీ సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శం**

**–ఊరి రుణం కోసం సమస్యలపై సమరం**

**–సంపాదించిన సొంత సొమ్ము కొంత సమాజ సేవ కోసం**

**–ఊరి సమస్యల పట్ల చిత్తశుద్ధి**

**–బోథ్ అభినవ శ్రీమంతుడు ఉమేష్**

**–రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ లీగల్ అడ్వైజర్ శ్యాంమోహన్ రావు దేశ్ పాండే**



**బోథ్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**

పుట్టిన ఊరి కోసం, ప్రజల కోసం ప్ర తి ఒక్కరు తమ బాధ్యతగా సేవలందించాలని అందులో భాగంగా ఊరి సమస్యలను పరిష్కరిస్తున్న సామాజిక సేవకుడు చట్ల ఉమేష్ సేవలు అభినందనీయమని రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ లీగల్ అడ్వైజర్ శ్యాం మోహన్ రావు దేశ్పాండే న్నారు. సో మవారం బోథ్ మండల కేంద్రానికి వ చ్చిన ఆయన గ్రామస్తులతో కలిసి మా ట్లాడారు. స్థానిక పదో వార్డులో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభంను శ్యామ్ మోహన్ రావు దేశ్పాండే ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించి నూతన స్తంభం ఏర్పాటు చేశారు. దీనికి సహకరించిన ఉమేష్ ను ఆయన అభినందించారు. విశ్రాం త ఉపాధ్యాయులు సురేష్ వైద్య, కాలనీవాసులు మధుసూదన్, సిహెచ్. బ్రహ్మనందం, విఠల్ రావు దేష్పాండే, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడలో ఘనంగా పసుల చంటి పుట్టినరోజు వేడుకలు

### పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్







**ఇచ్చోడ రూరల్ ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు జన్మదిన వేడు కలను సోమవారం ఇచ్చోడ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీకి ఫైర్ బ్రాండ్, కష్టకా లంలో కాంగ్రెస్ పార్టీకి అన్ని ర కాలుగా సేవలు అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్ర తినిధి పసులచంటిని అభి నం దించి కేక్ కట్ చేయించి, స్వీ ట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. సమీప భవిష్యత్తు లో ఉన్నత పదవులు అందు కోవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ శాస నసభ్యులు వెడ్మ భోజ్జు పటేల్, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆ డే గజేందర్, ఆదిలాబాద్ ని యోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీని వాసరెడ్డి దంపతులు, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచ శ్రీకాంత్ రెడ్డి, ఆదిలా బాద్ పార్లమెంట్ నాయకురా లు ఆత్రం సుగుణ, బోథ్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, ఇచ్చోడ వ్య వసాయ మార్కెట్ కమిటీ చై ర్మన్ కొమరం సత్యవతి కోటే శ్వర్, అదిలాబాద్ జిల్లా వర్కిం గ్ ప్రెసిడెంట్ భూపల్లి శ్రీధర్, యువజన కాంగ్రెస్ జిల్లా కమి టీ నాయకులు, నియోజకవర్గ పలు మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అభిమానులు కార్యకర్తలు పా ల్గొన్నారు

# అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

**తప్పు చేసే ఉద్యోగులను కాపాడుకోవడం మానుకోవాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవేందర్**

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)*



జిల్లా అధికారులు పని చేయని ఉద్యోగులను కాపాడడం నిలిపి వేసి ప్రజలకు సేవ లందించ డంపై దృష్టి పెట్టాలని, అక్రమ డిప్యూటేషన్ లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రాదేవేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు వినతి పత్రం ను అందజేశారు. అనంతరం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి లో జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని కలిసి అక్రమ డిప్యూటేషన్ లను వెంటనే రద్దు చేసి టెక్నీషియన్స్ , ప్రజలకు సేవలు అందించే విధానం పై చర్యలు తీసుకోవాలని కోరు తూ వినతిపత్రం సమర్పించా రు. ప్రస్తుతం డిఎం & ఎచ్ ఓ రిమ్స్ మలేరియా ల్యాబ్ లో రెండు టెక్నీషన్ పోస్టులు ఉంటే ముగ్గురిని డిప్యుటేషన్ ఇచ్చా రన్నారు.డిఎం & ఎచ్ ఓ ఇలా అక్రమ డిప్యుటీషన్ లు ఇస్తూ మండల స్థాయి ప్రజల కు వైద్య సేవలు అందకుండా ఉద్యోగులకు వత్తాసు పలుకుతు న్నాడని కలెక్టర్ రాజర్షి షా కి తెలిపారు ఈ విషయమై గతం లో ఉన్న కలెక్టర్ దృష్టి కి తీసుకోపోయినా వారి లో మార్పు రాకపోవడం శోచనీయం అని అన్నారు. వెంటనే దృష్టి సారించి జిల్లాలో ని అన్ని మండలా ల ప్రజలకు సేవలంధించే విదం గా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులకు ఆదే శాలు జారీ చేసి జిల్లా ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్య లు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని సిర్రా దేవేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

**పోస్టర్ ను ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**



*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)*

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 24న జరిగే శ్రీ సంత్ సే వాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొ ని విజయవంతం చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు. ఈ మేరకు సోమవా రం సేవాలాల్ జయంతి ఉత్స వాల పోస్టర్ ను సోమవారం నెరడిగొండ మండల కేంద్రంలో ని ఆయన నివాసం లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా సమస్త ప్రజలు ఆదిలాబాద్ లో జరిగే సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు తరలిరా వాలని అన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో టెన్త్ ఇంటర్నల్ మార్కుల పరిశీలన

*నర్నూర్ 17 ప్రజా జ్యోతి*

నిరంతర సమగ్ర మూల్యంకణలో భాగంగా సోమవారం ఎస్ఎస్ సి ఇంటర్నల్ టీం పరిశీలన బృందం అధికారి రవి ప్రసాద్ పీజీ హెడ్మాస్టర్ పలు హైస్కూల్స్ లో పదవ తరగతి ఇంటర్నల్ మార్కులను పరిశీలించారు. ఎస్ ఎస్ సి ఇంటర్నల్ పరిశీలన బృందం నార్నూర్ మండలం లోని తడిహడపూర్ ప్రభుత్వ ఉన్నత ఆశ్రమ పాఠశాలను సందర్శించి పదవ తరగతికి సంబందించిన రికార్డులను పరిశీలించి పాఠశాల నిర్వాహకులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈనెల 20 వరకు వివిధ పాఠశాలల రికార్డులను పరిశీలించి నివేదికలను జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా స్కూల్స్ నిర్వాహ కులు అన్ని రిజిష్టర్లను రికార్డులను సిద్ధం చేసి ఉంచాలని పరిశీలన బృందం అధి కారి రవి ప్రసాద్ తెలిపారు. పరిశీలన అనంతరం పాఠశాల సిబ్బందికి పరిశీలన ధ్రువీకరణ పత్రని అందించడం జరిగింది.ఈ



కార్యక్రమంలో సహాయక అధికారులు , రాథోడ్ మోహన్,అవినాష్ రాథోడ్, ప్రధానోపాధ్యాయులు బాలి రామ్ రాథోడ్, ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు కుమ్ర తనజీ,శ్రీనివాస్ రాథోడ్, విజయ్ కుమార్ పవర్,కవనకోకిల బంకట్ లాల్ జాదవ్,కోడిపక సతీష్,జాదవ్ సంజయ్,పరుశురాం జాదవ్ ,దీప్ సింగ్ జాదవ్, పిడి రవిందర్ రాథోడ్ వార్డాన్ అమిత్ కుమార్,కంప్యూటర్ ఐ సి టి మిలింద్ కాంబ్లే, బోదనేత సిబ్బంది కాంబ్లే సురేష్, తదితరులు ఉన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం... పట్టించుకోని అధికారులు

*బోథ్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)*



బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామం లో గల ఏడవ వార్డులోని విద్యుత్ ఇనుప స్తంభం తుప్పు పట్టి ప్రమాదకరంగా మారి పడిపోయే విధంగా దర్శనమిస్తుంది అని వాపోతున్న గ్రామస్తులు. ఈ సందర్భంగా సోమవారం గ్రామస్తులు తమ గోడును వెల్లబోసుకుంటూన్నారు. ఎన్నో ఏళ్లుగా కాలం చెల్లిన తుప్పు పట్టి ఉన్న కరెంటు స్తంభం చిన్న పాటి గాలి దుమారానికే పడిపోయే ప్రమాదాం లేకపోలేదని స్థానిక కాలనీవాసులు అనుమానాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ క్రమంలోనే తమ భయాన్ని గోడును వెలిబుచ్చుతున్నారు. ముఖ్యంగా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదకరంగా మారిన ఇనప స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని అమర్చాలని అధికారులను వేడుకుంటున్నారు. ఒకవేళ అనుకోని సంఘటన ఏదైనా జరిగితే దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు. ఇంతగా ప్రమాద భరితంగా తయారై కూలడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం పొంచి ఉన్న నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా పట్టించుకోనితనం స్పష్టంగా కనిపిస్తున్నట్లు కాలనీవాసులు పేర్కొన్నారు. ఒక రకమైన భయంతో కూడిన బాధ గోడును సంబంధిత అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. ఏదేమైనా నూతన స్తంభాన్ని ప్రమాదం జరగక ముందే అమర్చి పుణ్యం కట్టుకోవాలని కోరుతున్నారు. దినదిన గండంగా మారి ఇంతలా ప్రమాదం పొంచి ఉన్న సహవాసంతో జీవనం చేస్తున్నట్లు బాధను వ్యక్తపరుస్తున్నారు.

# ఫిర్యాదిదారుల వద్దకు వచ్చి ఫిర్యాదులు స్వీకరించిన సీపీ





*మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి)*

రామగుండం పోలీస్ కమీషనర్ ప్రధాన కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి నేరుగా ఫిర్యాదుదారుల వద్దకు వచ్చి వారి సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.రామగుండం కమీషనరేట్ పరిధి లోనీ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తు లను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పని చేస్తుందని రామగుండం పోలీస్ కమీషనర్ తెలియజేశారు.

## 34వ సబ్ జూనియర్ కబడ్డీ జిల్లా జట్లు ఎంపిక

*జైనూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)*

కొమురం భీం అసీఫాబాద్ జైనూర్ మండల కేంద్రంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాల బాలికల జిల్లా జట్టు ఎంపిక పోటీలను మండల లోని మార్లవాయి ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల మైదానం లో సోమవారం నిర్వహించారు ఈ పోటీలలో 85 మంది క్రీడాకారులు పాల్గొన్నారు 12 మంది బాలురు 12 మంది బాలికలు ఎంపికైనట్టు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం ధర్మారావు తెలిపారు. ఈనెల 20 నుంచి 23 వరకు వికారాబాద్ జిల్లాలో జరిగే 34వ రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారాని చెప్పారు.కబడ్డీ అసోసియేషన్ సభ్యులు కనక వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్ ఫిజికల్ డైరెక్టర్ హరీష్ శ్రావణ్ కోచ్ లు పాల్గొన్నారు



## కేసీఆర్ జన్మదిన వేడుకలు

*మందమర్రి , ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి ):*

ఉద్యమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మందమర్రి పట్టణానికి చెందిన తడిగోపుల సురేష్ ఘనంగా నిర్వహించి తన అభిమానాన్ని చాటుకున్నారు. పదమూడవ వార్డ్ లో నివాసం ఉంటున్న యువ నాయకుడు సురేష్ చిన్న వయస్సు నుండే కేసీఆర్ పట్ల అభిమానంతో భారస పార్టీలో చేరి బస్తీ ప్రజలకు నిరుపేదలకు అండగా ఉంటూ మంచి పేరు సొంతం చేసుకున్నారు. కాగా సోమవారం కేసీఆర్ జన్మదినం సందర్భంగా తన తోటి మిత్రులతో కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి రాజు, అలకుంట గణేష్, బొగ వెంకటేష్, రవి కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

